రుణాలు సక్రమంగా చెల్లించాలి

మల్దకల్, అక్టోబర్ 10 : మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘాల సభ్యులు బ్యాంక్ లింకేజీ రుణాలు పొందిన వారు ప్రతి నెలా క్రమం తప్పకుండా బ్యాంకుల్లో చెల్లించాలని ఏపీఎం సాంబశివుడు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో సంఘాల సభ్యులతో సమావేశమై మాట్లాడారు. గ్రామాల్లోని బుక్ కీపర్లు మహిళా సంఘాల సభ్యులతో ప్రతి నెలా రెండు సమావేశాలు వారి ఇండ్ల వద్దే నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రతి నెలా రుణాలు పొందిన సంఘాల వివరాలను సంఘం బుక్‌లో పొందుపర్చాలన్నారు. రుణాలు చెల్లించని సంఘాలను గుర్తించి వారితో సమావేశాలు నిర్వహించి లోన్‌లు పూర్తి చేయించాలన్నారు. సీసీలు కూడా మహిళా సంఘాల పనితీరుపై పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీలు జయన్న, రవి, మల్దకల్, రాజు, బుక్ కీపర్లు, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు సుజాత, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గోడ మీద రాతలు తొలగింపు

మాచర్లలో పార్టీ పతాకాలను తీసివేస్తున్న పంచాయతీ సిబ్బంది

గట్టు, అక్టోబర్ 10 : శాసనసభ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల కాగానే అధికారులు అప్రమత్తమయ్యారు. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించి ఆయా గ్రామాల్లో గోడల మీద రాసిన రాతలు, పార్టీల పతాకాలు, పోస్టర్లు, బ్యానర్లను పంచాయతీ సిబ్బంది తొలగిస్తున్నారు. అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది ఈ పనులు చేపడుతున్నారు.

పశువులకు ఉచిత వైద్య శిబిరం

యర్సన్‌దొడ్డిలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న పశువైద్య సిబ్బంది

కేటీదొడ్డి, అక్టోబర్ 10 : మండలంలోని యర్సన్‌దొడ్డిలో మంగళవారం పశువులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి వినయ్‌కుమార్ మాట్లాడుతూ పాడి రైతులందరూ తమ పశువులకు వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌యాదవ్, పశువైద్య సహాయకుడు వెంకటేశ్, గోపాలమిత్రలు గోపాల్‌రెడ్డి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కబడ్డీ కోచ్‌గా కురుమూర్తిగౌడ్

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 10 : రాష్ట్ర కబడ్డీ జట్టు కోచ్‌గా మహబూబ్‌నగర్ జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి ఈ.కురుమూర్తిగౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్ నియామకపత్రం అందజేశారు. తమిళనాడు రాష్ట్రంలోని మధురై పట్టణంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు మాన్‌సూన్ సీజన్ యువ కబడ్డీ లీగ్ టోర్నమెంట్‌లో రాష్ట్ర జట్టు పాల్గొనున్నది. కోచ్‌గా నియమితులైన కురుమూర్తిగౌడ్‌ను జిల్లా అధ్యక్షుడు శాంతికుమార్, సంఘం సభ్యులు అభినందించారు.

రేపు ఎస్‌జీఎఫ్ వాలీబాల్ జట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 10 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన రాజాపూర్ హైస్కూల్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-17 బాలబాలికల వాలీబాల్ టోర్నీ కమ్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రమేశ్‌బాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు విద్యార్థులు బోనఫైడ్, ఆధార్‌కార్డుతో రిపోర్టు చేయాలని కోరారు. సమాచారం కోసం 9440705495 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

నారాయణపేట, అక్టోబర్ 10 : అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్ చౌహాన్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయాన్ని డీఐజీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో డీఐజీ మాట్లాడారు. నారాయణపేట-కర్ణాటక జిల్లాల సరిహద్దు, అంతర్ జిల్లా చెక్ పోస్టులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కర్ణాటక నుంచి అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రవాణా కాకుండా పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద సంబంధిత అధికారుల సమన్వయంతో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియలో ఫేక్ మెసేజ్‌లు ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంచాలన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు సృష్టించిన వారిని బైండోవర్ చేయాలన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం డీపీవో, డీసీఆర్‌బీ, ఎస్‌బీ కార్యాలయాల్లో రికార్డులను తనిఖీ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్

క్రీడలకు ప్రోత్సాహం

◆ ఆలయ చైర్మన్ వెంకట్రామిరెడ్డి ◆ యువకులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ

స్పోర్ట్స్ కిట్ అందుకున్న యువతతో పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

ధరూర్, అక్టోబర్ 10 : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే క్రీడలకు ప్రోత్సాహం లభించి గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వచ్చారని పాగుంట ఆలయకమిటీ చైర్మన్ నాగర్‌దొడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. మండలంలోని నాగర్‌దొడ్డి, నెట్టెంపాడు యువతకు ప్రభుత్వం అందించిన స్పోర్ట్స్ కిట్లను సర్పంచులతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సర్కారు ఏర్పడిన తర్వాత సాగునీటి రంగం అభివృద్ధి చెంది రైతుకు మిగులు ఆదాయం వస్తుండడంతో గ్రామీణ ఉత్సవాల్లో క్రీడలు ప్రధాన వినోదంగా నిలుస్తున్నాయన్నారు. క్రీడాకారులు భవిష్యత్‌లో రాణించాలని ఆకాంక్షించారు. కాబట్టి బీఆర్ఎస్‌కు అందరూ అండగ నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు ఫాతీమాబషీర్, ఉస్సేనమ్మ, బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నవోదయ 9, 11వ తరగతి

ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

బిజినేపల్లి, అక్టోబర్ 10 : బిజినేపల్లి మండలం వట్టెంలోని జవహర్ నవోదయ విద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 9వ తరగతి, 11వ తరగతి ప్ర వేశ పరీక్షలకు నవోదయ విద్యాలయ సమితి నోటిఫికేషన్ విడుదల చేసిందని విద్యాలయ ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి, 11వ తరగతి కోసం దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఆధార్ కార్డు ఓటీపీ ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకొను విద్యార్థినీ, విద్యార్థులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నివాస ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. 9, 11తరగతులకు దరఖాస్తు చేసుకొనుటకు గాను 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2009 మే 1నుంచి 2011 జూలై 31మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2007 జూన్ 1నుంచి 2009 జూలై 31 మధ్యలో జన్మించిన వారై ఉండాలని, దరఖాస్తుకు చివరి గడువు ఈనెల 31వరకు ఉంటుందని పేర్కొన్నారు. రాత పరీక్ష 10,02, 2024న ఉంటుందని, దరఖాస్తు ఆన్‌లైన్‌లో చేసుకోవడానికి http://www.navodaya.gov.in వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలన్నారు.

అంజనగిరిలో జలసవ్వడి

- రిజర్వాయర్‌కు చేరిన 2 టీఎంసీల నీరు
- నిలిచిన నీటి పంపింగ్
- 15,20 రోజుల్లో 2వ మోటర్ డ్రైరన్ షురూ

కొల్లాపూర్, అక్టోబర్ 10 : పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో (నార్లాపూర్) అంజనగిరి మొదటి రిజర్వాయర్‌లోకి 2 టీఎంసీల నీరు చేరింది. దీంతో మంగళవారం ఉదయం 11గంటలకు పంప్‌హౌస్ నుంచి ఒక మోటరుతో నీటి తోడివేత ప్రక్రియను నిలిపివేశామని నీటిపారుదలశాఖ డీఈ లోకిలాల్ తెలిపారు. అయితే మరో 15,20 రోజుల్లోగా ప్రాజెక్టులో 2వ మోటర్‌ను ఆన్ చేసి డ్రైరన్ చేయుటకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే ఆ ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అంజనగిరి రిజర్వాయర్ మొత్తం 8.41 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో రెండు నల్లమల కొండలను కలుపుతూ చుట్టూ 2,224 ఎకరాల విస్తీర్ణంలో 11.02కిలో మీటర్లు పొడవు,74 మీటర్ల ఎత్తుతో అంజనగిరి బండ్‌ను నిర్మించారు. దీంతో పచ్చని రెండు కొండల మధ్య రిజర్వాయర్ నీటితో తొణికిసలాడుతున్నది. శ్రీశైలం తిరుగు జలాలను అప్రోచ్ కెనాల్ నుంచి హెడ్‌రెగ్యులేటరీ ద్వారా సొరంగం మార్గంగుండా సర్జ్‌పూల్, అక్కడి నుంచి పంప్‌హౌస్‌కు చేరి అక్కడి నుంచి ప్రాజెక్టులోని ఒక మోటరుతో పైపుల నుంచి పైకి ఎగబాకుతూ డెలివరీ సిస్టర్న్ ద్వారా నదీ జలాలు అంజనగిరి రిజర్వాయర్ వైపు పరుగులు పెట్టింది. గత నెల 16న సీఎం కేసీఆర్ వెట్‌రన్‌ను ప్రారంభించిన విధితమే. గత నెల 27న రెండో సారి మోటరు ద్వారా నీటి తోడివేత ప్రక్రియ మొదలై ఈనెల 2వ మధ్యాహ్నం నిలిపివేయడంతో అంజనగిరి రిజర్వాయర్‌కు 1,6 టీఎంసీల నీరు చేరింది. మరో నాలుగు రోజుల విరామం అనంతరం ఈనెల 6వ తేదీ రాత్రి మోటరును ఆన్ చేయడంతో రెండు టీఎంసీల నీరు చేరడంతో నిండుకుండను తలపిస్తున్నది. అయితే దాన్ని అనుసరించే మరో పక్కన మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఎల్లూరు మొదటి రిజర్వాయర్‌లో కృష్ణానది జలాలతో జలదృశ్యాన్ని సాక్షాత్కరిస్తున్నాయి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో దశల వారీగా మోటర్లను రన్ చేయుటకు నీటి పారుదలశాఖ అధికారులు శ్రమిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అంజనగిరి రిజర్వాయర్ నీటితో కళకళలాడుతుండడం పర్యాటకుల మనుసును కట్టిపడేస్తున్నాయని చెప్పవచ్చు.



డెలివరీ సిస్టర్న్ నుంచి ఎగిసిపడుతున్న నదీ జలాలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు కావలెను

డ్రైవర్లు	జీతము 10000/- నుండి 13000/-
కంప్యూటర్ ఆపరేటర్	జీతము 10000/- నుండి 15000/-
నైట్ వాచ్‌మెన్	జీతము 6000/- నుండి 8000/-
ఆయాలు	జీతము 6000/- నుండి 8000/-
ఆఫీస్ బాయ్‌లు	జీతము 7000/- నుండి 9000/-

సం.ప్ర. సెల్ నెం.6300128893.

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

WANTED

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.

NT-310345

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.

NT-310350-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794